శ్రీ:

# కురూపి

రచన: కె. వి. అప్పలాచార్య

“ఈ ఆఖరి ప్రయత్నంతో నా జీవితం ఆఖర్-ఇంత అందాన్ని...అన్ని హంగామాలు పెట్టిన దేవుడు నాకీ కాస్త అవంకర ఎందుకు పెట్టాలి? ఈ అవమానంతో నా యౌవ్వనమంతా కాలి బుగ్గి కావలసినదేనా?-”

అంటూ ప్రభ అన్నపుడే అనుకొన్నాను— ఈ ప్రయత్నంతో ప్రభకి ఇంక పెళ్ళిగాదని, ఏ గోదావరిలోనో పడి ఆత్మహత్య చేసుకొంటుందని అనుకొన్నాను -ఆ కారణంచేత రోజూ ప్రభని అనుసరిస్తూనే యున్నాను—

ఓ ప్రాణి అన్యాయంగా జీవితం నాశనం చేసుకొంటోందంటే ఏ హృదయానికి ఝాలి కలుగదూ?

‘అలా చెప్పేవాళ్ళంతా చచ్చారా?—’ అంటారేమో—వాళ్ళదారి వేరు—నా ప్రభ దారి వేరు—

దూరదృష్టితో ఆలోచిస్తే ప్రభ జీవితం విషాదకరమైనదే! చిన్నపుడే తలిదండ్రులు గతించడము - మరొకరు చేరదీసి పెంచడము— ఇవన్నీ దురదృష్టంగాక మరేమిటి?

అదీగాక ప్రభకి పుట్టుకతోనే జీవితంలో ఓ వంకరకల్గింది—కాలు కొంచెం ఓటుది—ఆ కారణంచేత నడిచేటప్పుడు కొంత అసహ్యంగా కనబడుతుంది-ఆ సమయంలో చూసిన ప్రతివ్యక్తీ ‘అయ్యో పాపం! ఎంత అందగయిన దానికి ఎంత వంకర పుట్టించాడో భగవంతుడు; భగవంతుడికి న్యాయం ఎక్కడుంది?—’ అంటారు. అదంతా పూర్వజన్మ పాపఫలం అంటారు కొందరు—

మొత్తానికి ప్రభ కుంటిపిల్ల అనే పాడుమాట అంతటా ప్రతిధ్వనించిపోయింది!

ఇంతవరకు ఎన్నో సంబంధాలు వచ్చాయి- పెంచిన పెద్దలు ఆ అవంకర కనబడకుండా ముందే సిద్ధపడి అన్ని ప్రయత్నాలూ చేసేవారు- పెళ్ళికొడుక్కి ఇష్టమైన కోర్కెలన్నీ ఆ చూపుల్లోనే ప్రభ తీరుస్తుండేది-తీరా అన్నీ కుదిరాక తుదకు పెళ్లికూతురు ‘కుంటిపిల్లట కదూ? ఆశ వదులుకోండి!-’

అంటూ జవాబులు వ్రాసేవారు—

ఆ లేఖలతో ప్రభ హృదయం భగ్నమైపోయింది — జీవితంమీద ఆశ వదలుకొంది— ఇటువంటి అపవాదులు భరించి బ్రతికేంలాభం? అంటూ ఎన్నోసార్లు చెప్పింది-ప్రతీసారి జీవితం విలువ చెప్పుకొంటూ ఆమె దురభిప్రాయాన్ని ఖండిస్తూ వచ్చాను—

ఆనాడు బందరునుంచి పెళ్ళి చూపులకు వస్తున్నారని మా పెద్దలకు ఉత్తరం వచ్చింది— పెళ్ళికొడుకు బి. ఎ. ప్యాసయ్యాడట—

ఆ ఉత్తరం వచ్చిన రోజుననే ప్రభ చెప్పింది—ఇదే ఆమెకు ఆఖరి ప్రయత్నమని—

“ఏమీ ఫరవాలే”దంటూ ఊరడించాను—

పెళ్లికొడుకు వగైరా తదితర పెద్దలంతా వచ్చారు—

జరుగవలసిన తతంగం అంతా జరిగింది— అన్నీ సెటిల్ అయాయి—

పెళ్ళికొడుకుని రెండురోజులు యుండమని బలవంతం పెట్టారు—పెద్దలమాట కాదనలేక పెండ్లికొడుకు ఆ రెండురోజులూ అక్కడే యున్నాడు-

‘ఈ ప్రయత్నం మాత్రంకి నెగ్గుతుందని నమ్మకం లేదు’—అంటూ ప్రభ ఖేదపడేటప్పుడు ఊరడించాను—

'ఏమీ ఫరవాలేదని – ఆ పైన భగవంతుడే యున్నాడు–నారుపోసినవాడు నీరుపోయడా?–' అని ప్రభ భగ్నహృదయాన్ని పదిలపరచాను.

'ఏమో? ఏం జర్గుతుందో?–' అంటూ స్వేచ్ఛగా తిరగడం మొదలుపెట్టింది–

ప్రతీసారి ప్రభని గమనిస్తూనే యున్నాను– పెండ్లికొడుకు కంటబడకుండా, తన కుంటిని కప్పిపుచ్చుకొంటూ తప్పుకొనేది–

ప్రభ అలా చేస్తోంటే ఆమె అమాయకత్వానికి నవ్వు వస్తోయుండేది–

కాస్త కుంటియుంటే మాత్రం పెళ్ళికాదా? జీవితం వృధా అవుతుందా? అని అనుకునేవాడ్ని–

అసాయంత్రమే ప్రభ కళకళలాడే ముఖంతో ఆనందాన్ని పట్టలేక నావద్దకు వచ్చింది–

'ఏం ప్రభా? ఏమి టీ వింతమార్పు?–' అన్నా ఆశ్చర్యంతో ఆమె కళా మొహాన్ని పరికిస్తూ–

'ఏం చెప్పను? ఆయనకీ కాస్త కుంటి యుంది !–' అంది సిగ్గుతో ప్రభ !

'అదెలా కనుక్కొన్నావ్?–' అన్నా–

'స్నానాలగదిలోంచి వస్తోంటే కనిపెట్టాను– నాకెందుకని నాకుంటి కనబడకుండానే వచ్చేస్తున్నా – ఏమయిందనుకొన్నావ్? తక్షణమే పలిచారు. వెళ్లకపోతే బాగుండదని వెళ్లాను– తర్వాత...'అంటూ సిగ్గుతో చెప్పడం మానేసింది.

'ఉఁ తర్వాత...?–' అంటు ప్రశ్నించాను ఆదుర్దాగా–

'నన్ను హేళనచేస్తున్నావా?. నాకుంటిని..! అంటూ ప్రశ్నించారు–లేదంటూ యదార్థ విషయాన్ని చెప్పేశాను–వెంటనే చెయ్యిపట్టుకొని... !–' అంది సిగ్గుతో.

'సరిపోయింది ప్రభా ! ఇప్పుడు నిన్నెవరూ కురూపి అనరులే! అందుకే ఎవరి తరహాకి వారిలాంటి వారే లభిస్తారని ఇంతకుముందే చెప్పాగా ! ధన్యురాలవు ప్రభా ! జీవితం సుఖవంతం చేసుకో !–' అంటూ దీవించాను–

**కురూపులకు మాత్రం జీవితం లేదా ? ? ?**




# టెంపరేచరు

మీ టెంపరేచరు 102 కు ఎక్కువయిన ముందుబాధ పడునది మీ కేశములు. మీకు చిన్నమ్మవారయినను, యిన్‌ఫ్లూయంజా, టైఫాయిడ్ అయినను లేక న్యూమోనియా జాడ్యమయినను మరే జాడ్యమయినను, పెద్ద జ్వరమునకు తదుపరి శిరోజములుఅమితముగా నూడిపోవును. జ్వరమెంత కొద్దిదైనను జుట్టు రాలుట సత్యము. దానిని నివారించు ప్రయత్నము చేయకపోయినచో అటులనే రాలుచుండును.

అట్టి ఆపదల నాహ్వానింపకుడు. ఇప్పుడే కేశవర్ధినితో మీ తలవెండ్రుకలను రక్షించుకొనుడు. జాడ్యము మీ కురులను ఎంత చిన్నవిగా చేసినను కేశవర్ధిని మీ కేశములను పొడవుగాను సమృద్ధిగాను చేయును.

# కేశవర్ధిని

యిప్పుడెందు కుపయోగించకూడదు?

కేశవర్ధిని అ. 12. కేశవర్ధినిషాంపూ అ. 12.

ప్యాకింగు, పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,

ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.